# నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్
# అకాడమిక్ విభాగము
# తెలుగు (205)
# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్స్

మార్కులు: 20

**సూచన :-**

1. మీ కివ్వబడిన Self Learning Material నుండి ఒక్క TMAను 20 మార్కులకు ఇవ్వనైనది. ఈ అసైన్ మెంట్ (నియోజనం)లోని ప్రశ్నలు మీ వినియోగసామర్థ్యం (Application) మరియు నైపుణ్యం (Skills) పై ఆధారపడియున్నది.
2. ఇవ్వబడిన సూచనలననుసరించి TMAను పూర్తిచేయాలి.

**I. లఘు ప్రశ్నలు (Short Questions) సూచనః**

- ఈ విభాగంలో 1, 2 మరియు 3 మూడు ప్రశ్నలకు లఘు సమాధానాలు వ్రాయవలసి ఉంటుంది.
- ప్రతి ప్రశ్నలో 2 ప్రశ్నలు ఇవ్వబడినాయి. ప్రతి ప్రశ్న నుండి ఒక్కటి ఎంపిక చేసుకుని అంటే 6 ప్రశ్నల నుంచి 3 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
- ప్రశ్నకు 2 మార్కులు మొత్తం మార్కులు – 1Q - 2, 2Q - 2, 3Q - 2 } 6 మార్కులు
- అభ్యాసకులు సమాధానాన్ని 40 – 60 - పదాలలో రాయాలి.

Q1.

(a) మాధురికి భాషా దోషాలు లేకుండా రాయాలని ఉంది. బాగా రాయడం అలవాటు చేసుకోవాలంటే మాధురి ఏం చేయాలో మీ మాటల్లో రాయండి. (2. రాయడం నేర్చుకుందాం)

(లేక)

(b) శాస్త్రవేత్త సత్యాలు కాదగిన విశ్వాసాల సత్యాన్నే అన్వేషిస్తాడు. శాస్త్ర పరిశోదనకు అన్వేశానాపద్ధతి ఆధారం..... ఎలా అవ్తుందో వివరించండి.
(6. శాస్త్ర దృష్టి)

Q2.

(a) 'దేశమును ప్రేమించుమన్నా' అనే దేశభక్తి గేయ భావాన్ని గురజాడ ఔన్నత్యాన్ని తెలపండి.
(3. దేశభక్తి)

(లేక)

(b) బాపూజీ పద్య పాఠం లో గుఱ్రం జాషువా గాంధీజీ మహనీయుడని ఎలా చెప్పాడో తెలపండి.
(11.బాపూజీ)

Q3.

(a) 'ఎన్నికల భాగోతం' ఏకాంకిక ద్వారా మనం ఎం గ్రహిస్తామో విశ్లేషించండి. ఈ నాటికలో పాత్ర పేర్లు వివరించండి.

(23. ఎన్నికల భాగోతం)

(లేక)

(b) 'శివతాండవం' గేయ పాఠం లోని మూడు అలంకార వాక్యాలను గుర్తించి; ఆ అలంకారాల గూర్చి రాయండి.

(14. శివతాండవం)

**II. దీర్ఘ ప్రశ్నలు: (Long Questions)**

- ఈ విభాగంలో 4, 5 రెండు దీర్ఘ ప్రశ్నలు ఇవ్వబడినాయి.
- ప్రతి ప్రశ్నకు రెండు ప్రశ్నలు ఇవ్వబడినాయి. వాటి నుంచి ఒక్కటి ఎంపిక చేసుకుని మొత్తం రెండు ప్రశ్నలకు సమాధానము రాయాలి.
- ప్రశ్నకు 4 మార్కుల చొప్పున రెండు ప్రశ్నలకు 4 + 4 = 8 మార్కులు
- అభ్యాసకులు 100 - 150 పదాలలో జవాబు రాయాలి.

Q4.

(a) దుర్గాభాయి శక్తి సామర్థ్యాలు అనంతం. ఆమె ఆదర్శ మహిళ అని ఎట్లు చెప్పగలవో మీ మాటల్లో రాయండి.

(13. దుర్గా బాయి దేశ్ ముఖ్)

(లేక)

(b) విష్ణు శర్మ సంస్కృతం లో పంచతంత్రం రచించగా, దాని ఆధారంగా పరవస్తు చిన్నయసూరి నీటి చంద్రిక ను రాశాడు. ఈ రెండింటి ప్రాధాన్యతను, 'కొంగ-ఎం డ్రి' కథ భావనను తెలియచేయండి.

(20. కొంగ-ఎండ్రి)

Q5.

(a) బారిష్టరు పార్వతీశం (ఉపవాచకం) రచయిత గూర్చి తెలియచేస్తూ, రచనా నేపధ్యాన్ని వివరించండి. ఈ నవల చదవడం వాళ్ళ ఎం గ్రహిస్తామో తెలియచేయండి. (26. బారిష్టరు పార్వతీశం)

(లేక)

(b) బారిష్టరు పార్వతీశం వారి నాన్న గారికి వ్రాసిన ఉత్తరం లోని అంశాలను తెలియజేస్తూ, మీ అభిప్రాయాన్ని తెలపండి. (26. బారిష్టరు పార్వతీశం)

**III. ప్రాజెక్టుపని:**

- ఇవ్వబడిన రెండు ప్రాజెక్టుల్లో ఒక్కదాన్ని ఎంపిక చేసుకుని పూర్తిచేయండి.
- ఈ ప్రాజెక్టుకు 6 మార్కులు. అభ్యాసకులు 500 పదాల్లో సమాధానం రాయాలి.

Q6.

(a) పర్యావరణ భావనను నిర్వచించి, పర్యావరాన్ విపత్తుకు గల కారణాలను మీ పెద్దవారితో చర్చించి పేర్కొనండి.

పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వం మరియు పౌరుల పాత్రను వివరించండి.

రేపటి పౌరునిగా పర్యావరణ పరిరక్షణలో నీ వంతు కృషిని సంక్షిప్తంగా తెలపండి.

(లేక)

(b) ఏవేని మూడు దేశ భక్తి గేయాలను సేకరించి రాయండి. ఆ గేయాలను రచయితను పరిచయం చేస్తూ, గేయాల భావాన్ని సూక్ష్మంగా మీ మాటల్లో రాయండి.